క్లుప్తంగా

గంగమ్మ సేవలో జమిందారీ వంశస్థులు


ఆలయం వద్ద జమిందారీ వంశస్థులు

చౌడేపల్లె: బోయకొండ గంగమ్మను పుంగనూరు జమిందారీ వంశస్థులు శనివారం దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా హాజరైన జమిందారీ వంశస్థులకు ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అభివృద్ధిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చైర్మన్ అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలను అందజేసి సత్కరించారు. వారి వెంట పాలక మండలి సభ్యుడు రాజేష్ ఉన్నారు.

నివాళి


నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వి.కోట: మండలంలోని జవ్వనపల్లికి చెందిన మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి మృతిచెందారు. విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు శనివారం అక్కడికి చేరుకుని గోవిందప్ప పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట


ప్రత్యేకలంకరణలో అభయాంజనేయ స్వామి

సదుం: మండలంలోని చీకలచేనులో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు శనివారం వైభవంగా జరిగాయి. ఉదయం ఆలయంలో కుంభాభిషేకం నిర్వహించారు. విశేష అలంకారంలో ఉన్న స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

మంగళ విద్యావాణి సంచిక ఆవిష్కరణ


మంగళ విద్యావాణి సంచికను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు

బంగారుపాళెం: మండలంలోని మంగళపల్లె జెడ్పీ హైస్కూల్లో మంగళ విద్యావాణి 26వ సంచికను శనివారం హెచ్‌ఎం రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ నాగేశ్వర్‌రావు, దాత బాలరాజు సంచికను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంబంధించి ప్రత్యేక విద్యా మాసపత్రికను నడపడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఇలాంటి మాసపత్రికను రాష్ట్రంలో ఏ పాఠశాలలోనూ నడపడంలేదని అన్నారు. విద్యార్థులలో రచనాశక్తిని పెంపొందించేందుకు ఇలాంటి విద్యా మాసపత్రికలు తోడ్పడతాయన్నారు. గణిత అవధాని అరుణ్ శివప్రసాద్, సంజీవి, భారతి, పిళ్లారప్ప, మోహన్‌రెడ్డి, ధనశేఖర్, ప్రేమకృష్ణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

200 మామిడి చెట్లు దగ్ధం


మంటల్లో కాలిపోయిన మామిడిచెట్లు

గంగాధర నెల్లూరు: మండలంలోని పెడకంటిపల్లిలో దాదాపు 200 మామిడి చెట్లు దగ్ధం అయిన సంఘటన శనివారం చోట చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. మండలంలోని పాపిరెడ్డిపల్లి పంచాయతీ పెడకంటిపల్లి రైతులు శ్యామలమ్మ, చలపతి రెడ్డి, లింగారెడ్డికి చెందిన దాదాపు 200 మామిడి చెట్లు అనుమానాస్పదంగా దగ్ధమయ్యాయని తెలిపారు. దాదాపు 20 ఏళ్ల వయసు గల చెట్లు కాపునకు వచ్చిన దశలో మంటల్లో దగ్ధం కావడంతో సదరు రైతులు లబోదిబోమంటున్నారు. ఫైర్ ఇంజిన్‌కు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు అదుపు చేశారు. బాధిత రైతులు స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి గోడు వెళ్లబోసుకున్నారు.

మళ్లీ జగనన్నను గెలిపిద్దాం


రాచవారిపల్లెలో ప్రచారం చేస్తున్న నేతలు


పెద్దమల్లెలలో నేతల ప్రచారం

- పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ఆశీర్వదించాలి

చౌడేపల్లె: సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు ఓటర్లను అభ్యర్థించారు. శనివారం ఎంపీపీ రామ్మూర్తి, మండల పార్టీ కన్వీనర్ అంజిబాబు, జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మతో కలిసి ఏ.కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లెలో ప్రచారం చేశారు. కాగతిలో డీసీసీబీ డైరెక్టర్ రమేష్‌బాబు, సర్పంచ్ షంషీర్‌బాషా ప్రచారం చేశారు. యర్రపల్లెలో వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ ఓబుల్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ మురళి ప్రచారం చేశారు. దిగువపల్లెలో పాల ఏకరి సంఘ రాష్ట్ర డైరెక్టర్ లడ్డూరమణ ప్రచారం చేశారు. రాచవారిపల్లెలో సర్పంచ్ జయసుధమ్మ, నాగభూషణరెడ్డి ప్రచారం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అగస్తీశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామనారాయణరెడ్డి, సర్పంచ్‌లు రిజ్వానా, మాజీ ఎంపీటీసీ చిన్నా, షఫీ, సినిమా రాజారెడ్డి, ఆనందాచార్యులు, హుస్సేన్, రాంబాబు, నారాయణ, రెడ్డప్ప, సుబ్రమణ్యం రాజు, శంకరప్ప, హనుమంతురెడ్డి, గంగాధర, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, గిరిబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారం

రొంపిచెర్ల: రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎన్నికలలో ప్రజలు గెలిపించాలని రొంపిచెర్ల మండలంలో ప్రజాప్రతినిధులు, నేతలు శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. చిచ్చిలివారిపల్లెలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, మోటుమల్లెలలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, రొంపిచెర్లలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, జాండ్లవారిపల్లెలో సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథడ్డి, పెద్దమల్లెలలో వైస్ ఎంపీపీ నేలు రెడ్డెప్ప ఇంటింటా ప్రచారం చేశారు. గానుగచింత, బోడిపాటివారిపల్లె, చెంచెంరెడ్డిగారిపల్లె, బొమ్మయ్యగారిపల్లె, పెద్దగొట్టిగల్లు పంచాయతీలలో ప్రచారం చేశారు. ప్రచారంలో మాజీ జెడ్పీటీసీ నీలుఫర్, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఎంపీటీసీలు రమణమ్మ, లక్ష్మి, సీరాజున్నీసా, సర్పంచ్‌లు నాగిరెడ్డి, జీవలత, అన్సర్‌బాషా, నేతలు చెంచురెడ్డి, కోటా వెంకటరమణ, కమలాకర్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, శంకర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, అలీంఖాన్, సూర్య నారాయణ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, మదనమోహన్ రెడ్డి, ఎం.భాస్కర్‌రెడ్డి, రాసారాయ నాయుడు, లక్ష్మి ప్రసాద్‌రెడ్డి, రవీంద్ర, సైపుల్లాఖాన్, ముజీబ్ పాల్గొన్నారు.


అంకుతోటపల్లెలో నేతల ప్రచారం


కాగతిలో కరపత్రాలను అందజేస్తున్న నేతలు


యర్రపల్లెలో నేతల ప్రచారం


శ్రీరాములగుడి వీధిలో నేతల ప్రచారం


పెద్దగొట్టిగల్లులో వైఎస్సార్‌సీపీ నేతలు


బండకిందపల్లెలో నేతలు

బాబు.. డ్రైవర్లంటే అంత అలుసా!

డ్రైవర్లు అంటే బాబుకు చులకన..



సింగనమల నియోజకవర్గంలో టిప్పర్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంపై డ్రైవర్లను చులకన చేసి మాట్లాడడం చంద్రబాబుకు తగదు. మెదటి నుంచీ కార్మికులు, కూలీలంటే ఆయనకు గిట్టదు. గతంలో కుప్పంలోని కొన్ని ఫ్యాక్టరీలు నెలసరి వేతనం సక్రమంగా ఇవ్వడం లేదని కార్మికులు చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తే కార్మికులపై మండిపడ్డాడు. నా నియోజకవర్గంలో ఫ్యాక్టరీ యాజమాన్యంపై నిరసన తెలిపితే సహించేది లేదని కార్మికులకు హెచ్చరించిన సందర్భాలు ఉన్నాయి. డ్రైవర్ లేకుంటే ఆయన ఒక్క అడుగు ముందుకు వేయలేడని గుర్తించుకోవాలి. –జయరాం, డ్రైవర్, కుప్పం

డ్రైవర్లను హేళన చేస్తే సహించం..



డ్రైవర్ వృత్తి జీవితాలను కాపాడుతుంది. అలాంటి వృత్తిని హేళన చేస్తే సహించేది లేదు. సింగనమల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి టిప్పర్ డ్రైవర్ కావడం హర్షనీయం. ఆయనను హేళనగా మాట్లాడిన చంద్రబాబు డ్రైవర్లకు క్షమాపణ చేప్పాలి. రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవర్లు చంద్రబాబుకు తగిన బుద్ధి చెపుతారు. టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులు గెలుపునకు తన వంతు కృషిచేద్దాం.

–బాషా, టాటా సుమో డ్రైవర్, కుప్పం

డ్రైవర్ వృత్తిని అవమానించడం తగదు..



ఎంఏ, బీఈడీ చదవి టిప్పర్ డ్రైవర్‌గా పని చేస్తూ ప్రజాసేవకు వచ్చిన వీరాంజనేయులను చంద్రబాబు అవమానించడం డ్రైవర్ల వృత్తికే అవమానం. సామాన్య వ్యక్తి ఎమ్మెల్యేగా నిలబడితే చంద్రబాబు ఓర్చుకోలేకపోతున్నారు. చంద్రబాబుకు తగిన రీతిలో బుద్ధి చెపుతాం. కచ్చితంగా సింగనమలలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి విజయం ఖాయం.

–హనుమంతు, డ్రైవర్, కుప్పం

ఫ్యాన్‌తో చల్లని పాలన


రాంపల్లెలో ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

- జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

పుంగనూరు: రాష్ట్రంలో చల్లని పాలన కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని రెండవ సారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండలంలోని రాంపల్లెలో గడపగడపకు ప్రచారాన్ని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ పాల్గొని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఐదేళ్ల పాలనలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. చైర్మన్ మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో 30 ఏళ్ల కాలంలో ఏనాడైన అభివృద్ధిని చూశారా, ఐదేళ్లలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి ఎంతో చేశారని కొనియాడారు. జగనన్న పాలన లేకపోతే సంక్షేమం ఆగిపోతుందని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. నేతలు సుబ్రమణ్యం, రమణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిరాడంబర వ్యక్తి ఉషారాణి


ఉషారాణిని సన్మానిస్తున్న ఉద్యోగులు

చిత్తూరు కార్పొరేషన్: జిల్లా స్థాయి అధికారిగా ఉన్నా నిరాడంబరం కలిగిన వ్యక్తిత్వం ఆడిట్ డీఆర్ ఉషారాణిది అని ఆ శాఖ డీజీ గిరిబాబు తెలిపారు. ఆమె శనివారం ఉద్యోగ విరమణ సందర్భంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆమె అందించిన సేవలు గుర్తు చేశారు. విధి నిర్వహణలో చురుగ్గా పాల్గొంటూ అందరితో స్నేహంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, సబ్‌రిజిస్ట్రార్లు రహంతుల్లా, ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్లు చలపతి, వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

మూడు తరాల సమస్య పరిష్కారం




పక్కాగా నిర్మించిన రోడ్డుపై గ్రామస్తుల రాకపోకలు, ఇదివరలో అధ్వానంగా ఉన్న మార్గం (ఫైల్)

- రోడ్డు వేయించిన మంత్రి రోజా
- కావేటిపురం దళితవాడ గ్రామస్తుల కృతజ్ఞతలు

నగరి: మండలంలోని బీరకుప్పం పంచాయతీ కావేటిపురం దళితవాడను మూడు తరాలుగా వేధిస్తున్న రోడ్డు సమస్య ప్రస్తుత ప్రభుత్వంలో పరిష్కారమైంది. సుమారు 60 కుటుంబాలు 185 మంది జనాభా నివశించే ఈ దళితవాడకు సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయి. గ్రామానికి వెళ్లడానికి సరైన దారి కూడా లేక ముళ్లకంపలతో మూసుకుపోయిన దారిలోనే రాకపోకలు సాగించేవారు. గత పాలకులకు రోడ్డు సమస్య విన్నవించినా, పట్టించుకున్న పాపాన పోలేదు. అయితే ప్రస్తుత ప్రభుత్వం గ్రామానికి పక్కారోడ్డు వేసి మౌలిక వసతులను కల్పించింది. శనివారం నుంచి రోడ్డు గ్రామస్తులకు అందుబాటులోకి వచ్చింది. దీంతో గ్రామస్తుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. నూతన రోడ్డుపై నిలబడి వారు ప్రభుత్వానికి, రోడ్డు వేయించిన మంత్రి ఆర్‌కే రోజాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తాత, ముత్తాతల కాలం నుంచి అంతంత మాత్రమే ఉన్న మార్గంలోనే జీవనం కొనసాగించారన్నారు. రాత్రి పూట గ్రామానికి వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడేవారమన్నారు. వర్షాలు వచ్చే సమయంలో నరకం ప్రత్యక్షంగా కనిపించేదన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాము ఈ సమస్యను మంత్రి ఆర్కే దృష్టికి తీసుకెళ్లామని ఆమె మా సమస్యను అర్థం చేసుకొని తుడా నిధులు రూ.10 లక్షలు మంజూరు చేయించి ఈనెల 2వ తేదీన భూమిపూజ వేసి పనులు ప్రారంభించారన్నారు. రోడ్డు వేసే క్రమంలో ప్రతిపక్షాలు ఎన్నో అడ్డంకులు సృష్టించాయని, అయినా వాటిని అధిగమించి పక్కా రోడ్డును నిర్మించి తమకు అందుబాటులోకి తెచ్చారన్నారు. నిజంగా ఇది పేదల కోసం పనిచేసే ప్రభుత్వమే అనడానికి ఇంతకన్నా మరో సాక్షి ఏంకావాలన్నారు. ఎంపీటీసీ తులసీచంద్ర రెడ్డి, రూరల్ మండల వైఎస్సార్‌సీపీ కార్యదర్శి శశికుమార్, సర్పంచ్ సెల్వి, వైస్ సర్పంచ్ దేవరాజ్, మాజీ సర్పంచ్ ఏలుమలై రెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, నాగభూషణం, ఆర్.శేఖర్, వేలాయుధం, పళని, శ్రీనివాసులు, శివ, ముకుందం, వడివేలు, రాజేంద్ర, వెంకటేశ్, ఎం.ఏలుమలై రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి పాల్గొన్నారు.

కనుల పండువగా పల్లకీ సేవ


పల్లకీలో విహరిస్తున్న స్వామిఅమ్మవారు

గుడుపల్లె: కనమనపల్లెలోని శ్రీనివాసస్వామి ఆలయంలో పల్లకీ సేవ శనివారం కనులపండువగా నిర్వహించారు. వారం రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. పల్లకీలో పద్మావతి, శ్రీనివాసస్వామి ఉత్సవ విగ్రహాలను అధిష్ఠింపజేసి గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమానికి భక్తులు విశేషంగా వచ్చి దర్శనం చేసుకున్నారు.

క్రీడలతోనే ఏకాగ్రత సాధ్యం


విజేతలతో నిర్వాహకులు

కుప్పంరూరల్: క్రీడలతోనే ఏకాగ్రత, మానసికోల్లాసం సాధ్యమని బీసీఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ నాగరాజు అన్నారు. శనివారం కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో వార్షిక క్రీడాపోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సునీల్ రాజ్, సీఈఓ సాగర్‌రాజ్, ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.

టీబీ బాధితులకు అదనపు పోషకాహారం

రామకుప్పం: విజయవాడ కోహెన్స్ ఫార్మాసూటికల్ కంపెనీ వారు మండలంలోని 12 మంది టీబీ వ్యాధి గ్రస్తులకు శనివారం స్థానిక పీహెచ్‌సీలో అదనపు పోషకాహారం పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి దీప, సీహెచ్‌ఓ మస్తాన్‌బాషా, టీబీ సూపర్‌వైజర్ హరి, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

సోగలగుట్టకు నిప్పు


తగలబడుతున్న సోగలగుట్ట

సదుం: మండలంలోని భట్టువారిపల్లె వద్ద ఉన్న సోగలగుట్టకు గుర్తు తెలియని వ్యక్తులు శనివారం సాయంత్రం నిప్పు పెట్టారు. దీంతో మంటలు చెలరేగాయి. కొండలకు, గుట్టలకు నిప్పు పెట్టడం వల్ల నష్టమే తప్ప ఎటువంటి ప్రయోజనం ఉండదని అటవీ అధికారులు, పర్యావరణ వేత్తలు తెలియజేస్తున్నా, కొందరు మాత్రం ఇంకా మూఢ నమ్మకాలతో నిప్పు పెడుతూనే ఉన్నారు.

ఆస్తిపన్ను చెల్లింపునకు నేడు ఆఖరు

చిత్తూరు అర్బన్: మున్సిపాలిటీల్లో ఆస్తిపన్ను చెల్లించడానికి ప్రభుత్వం జారీ చేసిన వడ్డీమాఫీ అవకాశం ఆదివారంతో ముగియనుంది. ఏళ్ల తరబడిగా ఆస్తిపన్ను చెల్లించని వాళ్లు ఒకేసారి పన్ను మొత్తం చెల్లిస్తే, వడ్డీ మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పన్నుల వసూలుకు కార్యాలయంలో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేశామని చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ తెలిపారు.

ఆయన సేవలు మరువలేనివి


రమణను సన్మానిస్తున్న నేతలు

పలమనేరు: మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రమణ కోవిడ్‌లో చేసిన సేవలు మరువలేనివని ఏపీ ఎన్జీవో తాలుకా అధ్యక్షుడు ఆనంద్‌బాబు తెలిపారు. ఆయన ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన్ను ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఆయన చాలా సేవలందించారన్నారు. బీసీ ఉద్యోగుల సంఘ నేత లక్ష్మీపతి యాదవ్, ఎన్‌జీఓ నేతలు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

రామకుప్పం: మండలంలోని 89 పెద్దూరు, ననియాల, ముద్దనపల్లిలో శనివారం సీఆర్‌పీఎఫ్ బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ శివకుమార్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో మండలంలో సమస్యాత్మక గ్రామాల్లో కవాతు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఓటరుకు ధైర్యం కల్పించేందుకు కవాతు నిర్వహించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఓటర్లకు అన్ని వసతులు కల్పించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో

రొంపిచెర్ల: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని వసతులు కల్పించాలని పుంగనూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం రొంపిచెర్ల మండలంలోని గానుగచింత, మోటుమల్లెలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, తాగునీరు, ఇంటర్‌నెట్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశాన్ని నిర్వహించారు. డీటీలు వెంకటరమణారెడ్డి, లోకేష్, ఆర్‌ఐ అబ్దుల్‌ఖాదర్ పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి ఉండాలి


బహుమతులు అందుకుంటున్న క్రీడాకారులు

సదుం: చిన్ననాటి నుంచే క్రీడల పట్ల ఆసక్తిని కలిగి ఉండాలని పాలమంద జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మమత విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసు, క్రీడలు మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్రం (చిత్తూరు), పరివర్తన సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం చౌడేపల్లె బ్లాక్ స్థాయి ఆటల పోటీలు శనివారం నిర్వహించారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్ పోటీలను పీఈటీ విశ్వనాథ్ పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి సర్టిఫికెట్లు, మెమెంటోలను అందించారు. డైరెక్టర్ అమర్‌నాథ్, మిథున్ చక్రవర్తి, వెంకటరమణ పాల్గొన్నారు.